## నామినేషన్ల పరిశీలనకు ఏర్పాట్లు చేయాలి

● కలెక్టర్ శ్రీహర్ష



అధికారులకు సూచనలు ఇస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, నవంబర్ 11: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఈనెల 13న జరిగే నామినేషన్ల పరిశీలనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం నారాయణపేట, మక్తల్ రిటర్నింగ్ కార్యాలయాలను ఆయన సందర్శించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నామినేషన్ల పరిశీలనలో భాగంగా అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు స్క్రూట్నీ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు మయాంక్ మిట్టల్, రాంచందర్ రావు, అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు సంపూర్ణ మద్దతు

మహబూబ్‌నగర్‌అర్బన్, నవంబర్ 11 : ఆరెకటిక, విశ్వబ్రాహ్మణ సంఘాలు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు తమ సంపూర్ణ మద్దతు తెలిపాయి. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కుల సంఘాలు అభివృద్ధి చెందాయని, అన్ని కుల సంఘాలాగే ఆరెకటిక, విశ్వబ్రాహ్మణులకు కూడా హైదరాబాద్ కోకపేట్‌లో ఆత్మగౌరవ భవనాలు నిర్మించారన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మంత్రి శ్రీనివాగౌడ్ ఆధ్వర్యంలో కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాలు, కుల వృత్తులకు బీసీ బంధు వంటివి అందించి అదుకున్నారన్నారు. కార్యక్రమంలో ఆరెకటిక సంఘం రాష్ట్ర నాయకుడు రమేశ్, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు శేఖర్, నవీన్, విజయ్, బాల్‌రాం, నాగేశ్ పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి మైనార్టీలకు చేసిందేమీలేదు

మద్దూర్ (కొత్తపల్లి), నవంబర్11: పదేండ్లు కొడంగల్ ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్‌రెడ్డి మైనార్టీలకు చేసిందేమీ లేదని మండలంలోని మైనార్టీలు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని షాగార్డెన్‌లో రేణివట్ల, మద్దూర్‌కు చెందిన మైనార్టీలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్దూర్ మండలంలో మైనార్టీలకు రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కనీసం రూ.5 లక్షల మంజూరు చేసినట్లు నిరూపిస్తే ఆయనకే మద్ధతిస్తామన్నారు. ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి హాయంలో రేణివాట్లలో కబ్రస్థాన్, ఈద్గాకు రూ.20 లక్షలు మంజూరు చేశారన్నారు. అలాగే మైనార్టీల సంక్షేమానికి కొడంగల్ నియోజకవర్గంలో రూ.7 కోట్ల నిధులు మంజూరు చేయించిన ఘనత నరేందర్‌రెడ్డి కే దక్కిందాన్నారు. ఒకప్పుడు మజీద్‌కు నామాజుకు వెళ్లాలంటే రోడ్డు ఉండేది కాదని ఇప్పుడ్డు సీసీ రోడ్డు ఏర్పాటైందన్నారు. రాష్ట్ర పైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ సలీం వెంటే ఉంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సయ్యాద్ రహ్మాత్, చాంద్‌పాషా, హబీబ్, మహిమూద్, ఇబ్రహీం, జాను మీయా, కతాల్, హుస్సేనీ, నజీమొద్దీన్, నబీ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కుటుంబం అండగా ఉంటుంది

● అడ్డాకుల జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 11 బీఆర్ఎస్ కుటుంబం ఎవరికి ఏమైనా ఆ కుటుంబానికి అండగా నిలుస్తుందని అడ్డాకుల జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి అన్నారు. అడ్డాకుల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన బీఆర్ఎస్ట్ సీనియర్ నాయకుడు ఆశన్న కుమారుడు రాజేందర్ ఇటీవల అనారోగ్యానికి గుర్రై జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలిసిన జెడ్పీటీసీ శుక్రవారం దవాఖానకు వెళ్లి ఆరోగ్యంపై వైద్యులతో మాట్లాడి తెలుసుకోవడంతో పాటు, మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అదేవిధంగా అన్నీ విధాలుగా అండగా ఉంటామ బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మండల కేంద్రానికి చెందికి చెందిన వాల్మీకి బోయలు జెడ్పీటీసీని కలిసి వారి సమస్యలను వివరించారు.కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌కు తరలిన గిరిజనులు

ధన్వాడ, నవంబర్ 11: హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నిర్వహిస్తున్న గిరిజన సమ్మేళనంలో పాల్గొనేందుకోసం శనివారం జెడ్పీటీసీ విమాలదేవి ఆధ్వర్యంలో గిరిజనులు పెద్ద ఎత్తున తరలివేళ్లారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దని జెడ్పీటీసీ విమాలదేవి అన్నారు. హైదరాబాద్‌కు వెళ్లిన వారిలో హన్‌మన్‌పల్లి సర్పంచ్ గోవింద్‌నాయక్, చీకర్లగడ్డతండా సర్పంచ్ రాజు, ముడిగలమల్లతండా సర్పంచ్ హున్యానాయక్, గోపాల్, వెంకటేశ్‌నాయక్, అంజియాదవ్ ఉన్నారు.

# దివ్యాంగులసం క్షేమానికిపె ద్దపీట

●ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి

మరికల్, నవంబర్ 11: తెలంగాణ రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, గతంలో ఏ ప్రభుత్వాలు కూడా వారి గురించి అలోచించలేదని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి సతీమణి స్వాతి రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని దళిత వాడ, అశోక్‌నగర్, హన్‌మాన్‌వాడలో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మట్లాడుతూ ముడోసారి ఎమ్మెల్యేగా ఎస్.ఆర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని కోరుతున్నారు. కాంగ్రెస్ పార్టీ వస్తే ప్రజలకు కష్టాలు తప్పవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకలో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు.మహిళల సంక్షేమం, దివ్యాంగుల సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వందేనన్నారు. కారు గుర్తుకు ఓటేసి మంచి వ్యక్తిత్వం ఉన్న ప్రజా నాయకుడు ఎస్.రాజేందర్ రెడ్డి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నారాయణ పేటజడ్పీ వైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖరెడ్డి,ఎంపీపీ శ్రీకళరెడ్డి,పేట మర్కెట్‌కమిటి చైర్‌పర్సన్ జ్యోతి, వైస్ ఎంపీపీ రవికుమార్,ఎంపీటీసీలు గోపాల్, సూజాత,సర్పంచ్ కస్పే గోపాల్,మండల కోఆప్షన్ సభ్యులు మతీన్, మండల పార్టీ అద్యక్షులుచ తిరుపతయ్య, నాయకులు రామస్వామి, బసంత్, కొండారెడ్డి,సుధకార్ గౌడ్ , రామన్‌గౌడ్, రాజరెడ్డి, వెంకటేశ్‌గౌడ్, సౌభాగ్యలక్ష్మీ, అరుణ పాల్గొన్నారు.



మరికల్ మండల కేంద్రంలో దివ్యాంగురాలిని ఓటు వేయాలని కోరుతున్న స్వాతిరెడ్డి

# బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పాలన

నారాయణపేట టౌన్, నవంబర్ 11: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలకు సంక్షేమ పాలన అందుతుందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శనివారం పట్టణంలోని 2, 3, 5, 7, 8, 10, 11, 12, 13, 15 తదితర వార్డుల్లో కౌన్సిలర్ అనిత, సుభాశ్, శివరాంరెడ్డి, వెంకట్రాములు, ప్రతాప్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరుల ఆధ్వర్యంలో ఇం టింటి ప్రచారం చేశారు. గడపగడపకు వెళ్లి పట్టణంలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, బీఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాజేందర్‌రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీ అధించాలని కోరారు.

### ఇంటింటి ప్రచారం

నారాయణపేటరూరల్, నవంబర్11: పేట మండలంలోని బోయిన్‌పల్లి తండా,బోయిన్‌పల్లి, పిల్లిగుండ్లతండా, వందర్‌గుట్ట తండా, ఊటకుంట తండా, కొల్లంపల్లి, కోటకొండ, సింగారం, బండగొండ, భైరంకొండ చిన్నజట్రం, జిలాల్‌పూర్,అంత్వార్,అభంగపూర్,అప్పిరెడ్డిపల్లి,జాజాపూర్ తదితర గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ నాయకుపేట ఎమ్మె ల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం చేసి, ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను వివరించి బిఆర్ఎస్ నాయకునికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష,కార్యదర్శులు వేపూరి రాములు,రవీందర్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు సాయిరెడ్డి,రవినాయక్, సిద్దుచౌహన్,కృష్ణనాయక్, సీతమ్మ,వెంకట్‌నాయక్, నాయకులు తిరుపతినాయక్,కిష్టప్ప,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కోయిలకొండలో..

కోయిలకొండ, నవంబర్ 11: బీఆర్ఎస్ పాలనతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బీ.కృష్ణయ్య అన్నారు.శనివారం మండల కేంద్రంలో నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని గెలిపించాలని నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి నమ్మి ఓటు వస్తే కర్ణాటక బతుకులు వస్తాయని అన్నారు. కార్యక్రమంలో కోఅప్షన్ ఖాజ బీఆర్ఎస్ నాయకులు రాజ్‌కుమార్, సయ్యద్ శమీం,నారాయణగౌడ్,రాజు,నాగేష్, శేఖర్,శ్యామ్, రమేశ్, రాములు, నాజీమ్, లక్కిగౌడ్, జావేద్, భరత్‌గౌడ్, నర్సింహులు, బాలు,రవి తదితరులు పాల్గొన్నారు.

### అభివృద్ధి ని చూసి ఓటేయ్యాలి

ధన్వాడ, నవంబర్ 11: మండలంలో ఎన్నడు లేనంతంగా అభివృద్ధి చేసిన అభివృద్ధి ప్రదాత నారాయణ పేట ఎమ్మెల్యే ఎస్.ఆర్ రెడ్డికి పట్టంకట్టాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. శనివారం మండల కేంద్రంలోని కుర్వగేరితో పాటు వివిధ గ్రామల్లో బీఆర్ఎస్ నాయకులు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులుకర్రె నిర్సములు,చంద్రప్ప, నవీన్,ఎల్లేశ్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిక

మరికల్, నవంబర్ 11: మండలంలోని మాద్వార్ గ్రామానికి చెందిన యువకులు మండల రైతు బంధుసమితి కోఆర్డినేటర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో10 మంది యువకులు చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన యువకులు ఎన్నికల వరకు సైనికుల్లా పోరాడి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయలని అన్నారు. ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి చెసిన అభివృద్ధిని చూసి పార్టీలోకి యువకులు రేరారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో మొగులన్న, రాజు, ఈదప్ప, కొదండరెడ్డి, ఆంజనేయులతో పాటు మరో8 మంది యువకులు చేరారు. కార్యాక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధ్వార్ మాజీ సర్పంచ్ వెంకటయ్య, హన్మిరెడ్డి,అంజనేయులు,తిమ్మన్నగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



బోయిన్‌పల్లితండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కోయిల కొండలో ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బీఆర్ఎస్‌లో చేరిన మాధ్వార్ యువకులు

# క్రీడాకోటలో ఉద్యోగ అవకాశాలు

● ఎన్నికల పరిశీలకుడు కుందన్‌యాదవ్

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 11 : క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశలు ఉంటాయని మహబూబ్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల పరిశీలకుడు కుందన్‌యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన స్టేడియంలో స్కూల్‌గేమ్స్ ఫేడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అండర్-19 బాల, బాలికల బాస్కెట్‌బాల్ టోర్నీ నిర్వహిస్తున్నారు. శనివారం పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. టోర్నీలో ప్రతిభ చాటి రాష్ట్ర, జాతీయస్థాయి, అంతర్జాతీయస్థాయిల్లో రాణించాలని ఆకాక్షించారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో శ్రీనివాస్, అండర్-19 ఎస్‌జీఎఫ్ సెక్రటరీ పాపిరెడ్డి, టోర్నీ పరిశీలకులు గోవర్ధన్‌రెడ్డి, రిటైర్డ్ పీడీ రాంచందర్, కోచ్‌ఖలీల్, ముకుర్రం, జీయావుద్దీన్, రాంచందర్ పాల్గొన్నారు.

### హోరాహోరీగా క్రీడా పోటీలు

జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి అండర్-19 బాస్కెట్ బాల్ టోర్నీలో మహబూబ్‌నగర్ బాల, బాలికల జట్లు శుభారంభం చేశాయి. మొదటి జరిగిన మ్యాచ్‌లో మహబూబ్‌నగర్ బాలుర జట్టు 25-09తో నల్గొండపై బాలికల జట్టు 21-05తో కరీంనగర్‌పై గెలిచాయి. బాలుర విభాగంలో వరంగల్, రంగారెడ్డి, హైదరాబాద్, ఖమ్మం, మెదక్ గెలువగా, బాలికల విభాగంలో నల్గొండ, వరంగల్, రంగారెడ్డి, హైదరాబాద్, ఖమ్మం జట్లు గెలిచాయి.